18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 11 ఫిబ్రవరి 2025 పేజీలు : 10

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్
- ప్రజావాణికి 176 ఫిర్యాదులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10):ప్రజా ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 176 ఫిర్యాదులను స్వీకరించారు. మిగతా 2లో

# కేటీఆర్‌కు ఘన స్వాగతం

- తుంకిమెట్లలో జెండా ఆవిష్కరణ, సర్వాయి పాపన్నగౌడ్‌కు నివాళులు
- తెలంగాణ ఉద్యమకారుడు మోనాచారి కుటుంబానికి పరామర్శ
- లగచర్ల బిడ్డకు భూమి నాయక్ పేరును నామకరణం చేసిన కేటీఆర్
- తొండలు గుడ్లు పెట్టని భూములు సీఎం వ్యాఖ్యలపై పంట పొలాల పరిశీలన





బొంరాస్‌పేట్ / దుద్యాల, ఫిబ్రవరి 10 (మేజర్‌న్యూస్): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలం కోస్గిలో సోమవారం చేపట్టిన బీఆర్ఎస్ రైతు దీక్షకు హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌కు బొంరాస్‌పేట్ మండలంలోని తుంకిమెట్లలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గిరిజనులు ఘన స్వాగతం పలికారు. మిగతా 2లో

# బీజేపీ ఉదాసీనతే మణిపూర్ హింసకు కారణం

- రాజస్థాన్ మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్
- కవాడిపల్లిలో దేవ్ నారాయణ్ నూతన ఆలయం ప్రారంభోత్సవం





అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి ) : బీజేపీ ఉదాసీనతే మణిపూర్ హింసకు కారణమని రాజస్థాన్ మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్ అన్నారు. దేవ్ నారాయణ్ సమాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్ మండలం కవాడిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవ్ నారాయణ్ దేవాలయాన్ని సోమవారం సచిన్ పైలట్, స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి ప్రారంభించారు. మణిపూర్ హింసకు బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మణిపూర్‌లో రెండు జాతుల మధ్య జరుగుతున్న ఘర్షణలో వందలాది మంది బలయ్యాదరని, ఎంతో మంది నిరాశ్రయులైయ్యారన్నారు. జాతుల వైర్యానికి చరమగీతం పాడుతూ అల్లర్లను అదుపు చేసి శాంతిని నెలకొల్పే దిశగా బీజేపీ ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. మణిపూర్‌లో మారణహోమం సాగుతుంటే ప్రధాని ఒక్క సారి కూడ సందర్శించకపోవడం విడ్డూరం అన్నారు. ప్రధాని మోడీ నిర్లక్ష వైకరి వల్లే మణిపూర్‌లో అల్లరి మూకలు పేట్రేగిపోతున్నాయన్నారు. మణిపూర్ హింసావాదుల పట్ల కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోవడం వల్లే అక్కడ తరుచూ అల్లర్లు చెలరేగి ప్రాణనష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం మణిపూర్ విషయంలో స్పందించి మరోసారి హింసాత్మక సంఘటలు చోటు చేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసుకొని అక్కడి క్షీణించిన శాంతి భద్రతలను పునఃరుద్ధరించాలన్నారు.



ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రాజస్థాన్‌వాసులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా రాష్ట్రానికి వలస వచ్చి స్థిర పడిన రాజస్థాన్‌వాసుల అభివృద్ధికి అన్ని రకాలుగా తమ ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంత్‌రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, నాయకులు బుర్ర మహేందర్ గౌడ్, ఎండీ గౌస్‌పాషా, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటలు వైద్య సేవలు అందేలా కృషి చేస్తా..

- ప్రతి ఒక్కరు ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి
- విరించి హస్పిటల్ అంబులెన్స్ సౌకర్యం కల్పించడం అభినందనీయం
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి






పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 10):
ప్రతి ఒక్కరు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ... ప్రభుత్వ ఆసుపత్రిల్లోనే ప్రసవాలు జరిగేల చుడాలని ... పెద్దేముల్ మండల ప్రజలను 24 గంటల వైద్య సేవలు అందేల కృషి చేస్తానని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హైద్రాబాద్ విరించి హసుపత్రి సహకారం , సుమిత్ర రాథోడ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్‌ను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ... మిగతా 2లో

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో

# అక్రమ నిర్మాణాలపై అధికారుల కొరడా

- ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన నిర్మాణాల కూల్చివేత
- ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ స్థానిక వ్యాపారస్తులు ప్రశ్న
- పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతల ప్రక్రియను పూర్తి చేసిన అధికారులు





గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10) : గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని కార్పోరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు స్పష్టం చేశారు. సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కూల్చివేతలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. మిగతా 2లో

# 24 గంటలు వైద్య సేవలు అందేలా కృషి చేస్తా..



**మొదటిపేజీ తరువాయి...** వికారాబాద్ జిల్లాలోని మారు మూల పెద్దేముల్ మండలంలో విరించి హసుపత్రి సహకారంతో ఉచిత అంబులెన్స్‌ను ఏర్పాటు చేయించడంతో సుమిత్ర రాథోడ్‌కు ఎమ్మెల్యే అభినందించారు. గిరిజన తండాలు కలిగిన పెద్దేముల్ మండలంలో ఉచిత అంబులెన్స ఏర్పాటు చేయడంతో పేదలకు ఎంతో పుణ్యం చేసిన వారవుతారన్నారు.గతంలో ఏలాంటి ప్రమాదం జరిగిన అంబులెన్స్ రావడం ఆలస్యం అయ్యేదని, ప్రస్తుతం పెద్దేముల్ మండలంలో రెండు అంబులెన్స్‌లు ఉండటం ఎంతో అదృష్టమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రులల్లో మెరుగైన సేవలు అందించడం జరుగుతుందన్నారు.అందుకు ప్రతి ఒక్కరు ప్రభుత్వం వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గతంలో 24గంటలు వైద్య సేవలు అందేదని, దానిని గత ప్రభుత్వం 12గంటలు కుదించడంతో రోగులకు వైద్య సేవలు సక్రమంగా అందటం లేదని పలు గ్రామాల ప్రజలు, నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి తప్పకుండా సంబందిత అధికారులతో మాట్లాడి మళ్లీ 24 గంటల వైద్య సేవలు అందేల కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు.పీహెచ్‌సీ పాత భవనం అడ్డుకావడంతో కొత్త ఆరోగ్య కేంద్రం కనబడటం లేదని, వెంటనే పాత భవనంను తొలగించాలని పలువురు ఎమ్మెల్యేను చెప్పడంతో రెండు రోజుల్లో పనులు ప్రారంభం చేయించి, పూర్తి అయ్యేల చుస్తానన్నారు.విరించి ఆసుపత్రి ఇన్‌చార్జ్ సుమిత్ర రాథోడ్ మాట్లాడుతూ మారు మూల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందచేయాలన్న ఉద్దెశంతో పెద్దేముల్ మండలంలో అంబులెన్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. ఆ సు పత్రికి వెళ్లె రోగులు ఎవరు డిజిల్ పోయించే అవసరం లేదని, ఉచితంగా ఆసుపత్రులకు చేరవేయడం జరుగుతుంద న్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్, పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైధ్యులు డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ స్వేత, తాండూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి, కోటపల్లి వ్యవసాయ కమిటి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, తాండూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షురాలు శోభరాణి,జిల్లా యువ నాయకుడు మైపాల్‌రెడ్డి, మైనార్టీ సెల్ నాయకుడు రియాజ్,కోటపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ బుజ్జమ్మ, మాజీ సర్పంచ్ ఎర్ర బాలప్ప, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు దాసరి చిన్న నర్సిములు, గ్రామ కమిటి అధ్యక్షుడు దాసరి పెద్ద నర్సిములు,యువ నాయకుడు మంబాపూర్ శ్రీనివాస్‌రెడ్డి ,నాయకులు గోపాలకృష్ణ, విద్యాసాగర్, చెట్టమీది రాజు , కోడి పెంటప్పతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షునిగా దారెడ్డి వెంకటరెడ్డి

**- పార్టీ బలోపేతానికి కృషి చేస్తా - స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ జడ్పిటిసి ఎంపీటీసీలు టిఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాం బిఆర్‌ఎస్ సత్తా చూపిస్తాం**



మొయినాబాద్ మేజర్ న్యూస్ :టిఆర్‌ఎస్ నాయకులకు కార్యకర్తలకు అనునిత్యం అందుబాటు పార్టీ అధిష్టానం నా పైన పెట్టుకున్న వాము చేయకుండా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి 20 గ్రామపంచాయతీల్లో టిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని బి ఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన దారెడ్డి వెంకటరెడ్డి అన్నారు సోమవారం బిఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో హిమైత్ నగర్ చౌరస్తాలో మాజీ మంత్రి రాష్ట్ర బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్లు ఏర్పాటుచేసిన టిఆర్‌ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు



ఈ సందర్భంగా మొయినాబాద్ మండల బిఆర్‌ఎస్ పార్టీకి నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నా పైన పెట్టిన నమ్మకంతో మండల స్థాయిలో కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి తెలిపారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామపంచాయతీలోనూ ఎంపీటీసీలు సర్పంచులు జడ్పిటిసి స్థానాలు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కార్తీక్ రెడ్డి సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు కొంపల్లి అనంతరెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ జగన్మోహన్ రెడ్డి షాబాద్ ప్రవీణ్ పరమేష్ ముదిగొండ శ్రీహరి యాదవ్ ముదిగొండ రవి యాదవ్ పెద్ద పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నక్కలపల్లి టు ఐతాబాద్ రోడ్డు కొలత చేయించండి - తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు



మొయినాబాద్ మేజర్ న్యూస్ : ఎన్నో ఏళుగా నక్కలపల్లి నుండి ఐతాబాద్ కు వెళ్లే రోడ్డుకు అడ్డంగా ఉన్న తీసి వాగు పై వంతెన నిర్మాణ కావలసిన నిధులు ఉన్న పనులు ప్రారంభం కి నోచుకున్న నిర్మాణానికి నోచుకోలేదు అయితే ఇప్పుడు వంతెన నిర్మాణం జరిగేందుకు మండల రెవెన్యూ అధికారులు నిర్మాణానికి కావలసిన భూమిని సర్వే చేసి చూడాలని సోమవారం నక్కలపల్లి గ్రామస్తులు మండల తాసిల్దార్ గౌతం కుమార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకుడు ఆంజనేయులు మాట్లాడుతూ మొయినాబాద్ మండలం నుండి షాబాద్ మండలానికి చేవెళ్ల నుండి తిరిగి వెళ్లాలంటే సుమారు 20 కిలోమీటర్లు దూరమవుతుందని గత బిఆర్‌ఎస్ భుత్వం నక్కలపల్లి గ్రామం నుండి ఐతాబాద్ మీదుగా 10 కిలోమీటర్ల దూరం అవుతుంది కాబట్టి రెండు మండలాలకు మధ్యన ఈసీ వాగు పై వంతెన నిర్మిస్తే రెండు మండలాలకు చేరువవుతుందన్న ఉద్దేశంతో మంజూరు చేశారు కానీ కొన్ని కారణాలవల్ల నిర్మాణం జరగలేదు కాబట్టి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం త్వరగా ప్రారంభించి వచ్చే వర్షాకాలం వారి నాటికి ఈ వంతెన ప్రయాణాలకు ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో నక్కలపల్లి గ్రామస్తులు ఆయా పార్టీల నాయకులు ఉన్నారు.

### బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో

## అక్రమ నిర్మాణాలపై అధికారుల కొరడా

**మొదటిపేజీ తరువాయి...** సోమవారం కార్పోరేషన్ పరిధిలోని సన్ సిటీ ప్రధాన కూడిలీలోని వ్యాపారస్తులు ఫుట్ పాత్‌లను ఆక్రమించుకొని రోడ్లపై నిర్మించిన ఆక్రమణలను కూల్చివేశారు. కూల్చివేతల నేపథ్యంలో రాజేంద్రనగర్ పోలీసులు, ట్రాఫిక్‌పోలీసులు, నార్సింగి పోలీసుల సంయుక్త సహకారంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారస్తులు వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేసుకోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కూల్చివేతలు నిర్వహించామన్నారు. ప్రజలకు ఇబ్బందులు సృష్టించే ఎలాంటి ఆక్రమణలను ఉపేక్షించేది లేదన్నారు. ఆక్రమించిన వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు శ్రీనివాస్, మల్లేష్, కిషోర్, ట్రాఫిక్ ఎస్సై లింగయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి వాణి, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, అర్జున్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**కనీసం సామాగ్రిని తొలగించే అవకాశం కూడా ఇవ్వలేదు – బాధితులు**

అధికారులు చేపట్టిన కూల్చివేతల నేపథ్యంలో బాధితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కూల్చివేసిన నిర్మాణాలలో ఉన్న సామాగ్రిని తీసుకునే అవకాశం అయినా ఇవ్వాలని, అవి వ్యాపారానికి సంబంధించిన సామాగ్రి అని వివరించారు. అయినా ఎవరూ పట్టించుకోలేదన్నారు. సామాన్యులు ఇబ్బందులు పడ్డా అధికారులు అనుకున్నదే చేయాలనుకోవడం బాధకరమని అన్నారు. ఎలాంటి ముందస్తు నోటీసులు సైతం ఇవ్వలేదని, నోటీసులు లేకుండా నిర్మాణాల కూల్చివేతలు ఎలా చేపడుతారని ప్రశ్నించారు. అధికారుల తీరుతో తామంతా రోడ్డున పడ్డామని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం వీధిలో వ్యాపారం చేసుకునే చిన్న చితక బతుకులను అధికారులు ఇలా చిదిమేయడం ఏంటని ప్రశ్నించారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**మొదటిపేజీ తరువాయి...** వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించారు.ఆన్‌లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్,కలెక్టరేట్ ఏఓ పర్వీన,వివిధ సెక్షన్‌ల సూపరిండెంట్‌లు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు ఘన స్వాగతం




**మొదటిపేజీ తరువాయి...** తుంకిమెట్లలో బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరణతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇటీవలే గుండె పోటుతో చనిపోయిన తెలంగాణ ఉద్యమకారుడు మోనాచారి కుటుంబాన్ని మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో కలిసి పరామర్శించారు. అనంతరం లగచర్ల భూ నిర్వాసితులతో సమావేశమయ్యారు. లగచర్లలో భూముల కోసం పోరాడిన జ్యోతి, ప్రవీణ్ దంపతులకు గత నెల 17న కూతురు జన్మించడంతో పేరు పెట్టాలని కోరగా చిన్నారికి మూడు పేర్లు సూచించగా అక్కడున్న వారు భూమి అని చెప్పడంతో పాత్లావత్ భూమి నాయక్ అని నామకరణం చేశారు. ఈ సందర్బంగా గిరిజన మహిళలు కేటీఆర్‌కు గోరిమాటి వీరణ (వస్త్రం)ను బహుకరించారు. అదే విధంగా లగచర్ల భూములపై సీఎం రేవంత్‌రెడ్డి తొండలు కూడా గుడ్లు పెట్టని వ్యాఖ్యల నేపథ్యంలో లగచర్ల సరిహద్దులో పంట పొలాలను పరిశీలించారు. అనంతరం అక్కడి నుంచి కోస్గిలో జరిగిన రైతు దీక్షకు కేటీఆర్ బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి, బాల్కసుమన్, మెతుకు ఆనంద్, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ కొడంగల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందచేత



దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): దోమ మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అబ్దుల్ ఖాదర్ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో 19000 వేల రూపాయ సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎంపీపీ అనసూయమ్మ అందజేయడం జరిగింది. అనసూయమ్మ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు ఇదొక వరమని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులకు పప్పు ధాన్యాలపై అవగాహన




ధారూర్, మేనేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): ప్రపంచ అపరాల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని గురుదొట్ల రైతు వేదికలో సోమవారం భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ వారు రైతులకు పప్పు ధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ గతంలో పండించే పెసరు మినిమం వంటి పప్పు ధాన్యాలను పండించి అధిక దిగుబడిని పొందాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.మాథూర్(డైరెక్టర్- ఐఐ ఓఆర్)డాక్టర్. యాకాద్రి(విస్తరణ డైరెక్టర్)జిల్లా వ్యవసాయ అధికారి సూర్య ప్రకాష్, సైంటిస్టులు అపర్ణ, సతీష్, రవి, సిబ్బంది ఝూన్సీ రాణి, పూజిత రమణ, తేజశ్రీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ చర్చి ప్రారంభోత్సవంలో పాల్గోన్న మాజీ ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్



మర్పల్లి,మేజర్న్యూస్ (ఫిబ్రవరి10):మర్పల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మెతడిస్టు చర్చి ప్రారంభోత్సవంలో భాగంగా సోమవారం వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ......ప్రజలు దైవచింతను అలవర్చుకోవాలనీ మన శాంతిగా ఉంటే ఆయురారోగ్యాలు కలుగుతాయని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు డి.అశోక్,బీఆర్ ఎస్ నాయకులు లలిత,రమేష్, శ్రీకాంత్రెడ్డి, బి.మధుకర్,మోహన్రెడ్డి,బి.రాచన్న,మధుకర్,జైపాల్రెడ్డి ,అంజయ్య,రమేశ ప్రబాకర్,రాంచందర్,తదితరులు పాల్గోన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

## వివరాలు వెల్లడించిన ఎస్ఐ మధుసూదన్ రెడ్డి



పూడుర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): జీవితం పై విరక్తి చెందిన ఓవ్యక్తి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది చన్గోముల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... నిజాంపేట్ మేడిపల్లి గ్రామానికి చెందిన వడ్ల నరేష్ తండ్రి వీరన్న (35) ఇతనికి భార్య ఏడు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు గత సంవత్సరం క్రితం నరేష్ కు యాక్సిడెంట్ కావడంతో ఇంటి వద్ద ఉంటున్నట్లు తెలిపారు బార్య శ్రీలత కుటుంబ భారాన్ని మోస్తూ వస్తుంది ఇంటి దగ్గరే ఉంటున్న నరేష్కు మద్యం అలవాటుగా మారడంతో రెండు రోజుల క్రితం భార్య మందలిచ్చినట్లు తెలిపారు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన నరేష్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే చొరవతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

## మాజీ ఉప సర్పంచ్ దశరథ్



పూడుర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మాజీ ఉపసర్పంచ్ దశరథ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని దేవనోనిగుడా గ్రామంలో 5 లక్షల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్ పనులు ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అంచలంచలుగా అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామంలో మౌలిక వసతులు సిసి రోడ్లు డ్రైనేజ్ ఏర్పాటు చేస్తామన్నారు ప్రజల సౌకర్యార్థం మా గ్రామానికి ప్రత్యేక నిధులు మంజూరు. చేయాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద నారాయణ, చిన్న నారాయణ, రామచంద్రయ్య, కుమార్, చంద్రయ్య, బాలకిష్టి, నర్సింలు, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సిబ్బంది లేక..సేవలందక..

## కార్యాలయం చుట్టూ ప్రజలు




యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): మండలం ఎమ్మార్వో కార్యాలయంలో 37 గ్రామాలకు ఒకే ఒక ఆర్ఐ ఉండడంతోపాటు తగ్గినంత మంది సిబ్బంది లేక సకాలంలో దస్త్రాలు కదలడం లేదు. అధికారులు లేక కార్యాలయం చుట్టూ పడిగాపులు కాస్తున్నారు. విద్యార్థులకు ఆదాయం,కులం సర్టిఫికెట్, ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల కోసం, ప్రజాపాలన చేసుకున్న దరఖాస్తుల గ్రామాల్లో రేషన్ కార్డుల విచారణ చేస్తున్నారు. ప్రస్తుతం ఎమ్మార్వో ఉన్న సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సీనియర్ అసిస్టెంట్,అటెండర్ లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు తాజాగా ఇటీవలే డిప్యూటీ తహసిల్దార్ హైదరాబాద్కు బదిలీకాగా ఆర్ఐ,అటెండర్ డిప్యూషన్ పై తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు 37 గ్రామలకు ఒకే ఆర్ఐ వుండడం వల్ల పనిభారం ఎక్కువ అయి దస్త్రాలు ముందుకు సాగడం లేదు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.





కీసర నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన కస్పరాజు శ్రీనివాస్ని కీసర సెక్టర్ ఎస్ఐ వెంకటేష్లను జిఎస్ఆర్ స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపకులు గుర్రం శ్రీధర్రెడ్డి, రాంపల్లి దాయర మాజీ సర్పంచ్ గరుగుల మల్లేష్ , మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్ , కీసర బీఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు సుమన్ బన్నీలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక రాజకీయాలు, సేవా కార్యక్రమాల అంశాల్లో సహకరిస్తామని తెలియజేశారు....కీసర, మేజర్న్యూస్:

# ఘనంగా మల్రెడ్డి రాంరెడ్డి పుట్టినరోజు వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10) : రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ మల్రెడ్డి రాంరెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. నగరంలో ఆయన నివాసంలో మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ఆయన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని పుష్పగుచ్ఛం అందించి, శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అద్యక్షులు సికిందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బాలశివుడు, ఎంఆర్ఆర్ యువసేన మండల అద్యక్షుడు మంతని శివ యాదవ్, మండల నాయకులు కసరమోని రాజేష్ యాదవ్, నిశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆత్మహత్య



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 10): జిల్లెలగూడ నివాసంలో ఉంటున్న పుస్తకాల శ్యాంప్రసాద్ ఇంట్లో ఫ్యాన్ కు ఉరేసుకొని చనిపోయిన ఘటన మీర్పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బాలాపూర్ మండలం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ ప్రాంతానికి చెందిన పుస్తకాల శ్యామ్ ప్రసాద్ (40)తండ్రి సత్యనారాయణ గత కొన్ని రోజుల నుండి ఆర్థిక పరిస్థితులు సరిగా లేక బాధపడేవాడని ఆ విధంగానే తన భార్య ప్రియాంక ఇచ్చిన ఫిర్యాదు మేరకు బెడ్ రూమ్ లో ఫ్యాన్ కు ఉరేసుకొని చనిపోయాడని మీర్పేట పోలీస్ స్టేషన్ లో ప్రియాంక ఫిర్యాదు చేయడం జరిగిందిని ఆ ఫిర్యాదు మేరకు సీఐ కీసర నాగరాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజావాణిలో ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలి : ఎంపీఓ రతన్సింగ్




పెద్దేముల్,మేజర్న్యూస్(ఫిబ్రవరి 10):సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగే ప్రజా వాణి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని మండల ఎంపీఓ రతన్సింగ్ అన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజా వాణిలో మండల పరిషత్, విద్యుత్, అంగన్వాడీ, ఉపాధి హమి, ఐకేపీ , వ్యవసాయ శాఖ అధికారులతో పాటు తదితరులు పాల్గోన్నారు.ఉదయం 10.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరుగు ప్రజా వాణి కార్యక్రమంకు అందరు తప్పకుండా సమయపాలనతో పాటు హజరుకావాలన్నారు.ముఖ్యంగా అన్ని శాఖల అధికారులు తప్పకుండా హజరయ్యోల చుడాలని పలువురు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రతన్సింగ్ , ఉపాధి హమి పీఓ నర్సిములు, వ్యవసాయ శాఖ అధికారి పావన్, ఐకేపీ ఏపీఓ బాలయ్య, విద్యుత్ సిబ్బందితో పాటు తదితరులు పాల్గోన్నారు.

# అబద్దపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ

▶▶ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన అమలు కానీ సంక్షేమ పథకాలు

▶▶ బీఆర్ఎస్ పార్టీ అబ్దుల్లాపూర్‌మెట్ మండల విస్తృతస్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి





అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10) : అబద్దపు హామీలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని, అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన ఏ ఒక్క సంక్షేమ పథకం పూర్తి స్థాయిలో ప్రజలకు అందజేదని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండల బీఆర్‌ఎస్‌పార్టీ విస్తృత స్థాయి సమావేశం సోమవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మండల పార్టీ అధ్యక్షుడు కొత్త కిషన్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా హాజరైన మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడ పూర్తిస్థాయిలో నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పి రాష్ట్రం దివాలా తీసేలా చేశారన్నారు. కాంగ్రెస్ పాలన వల్ల రాష్ట్రంలో అన్ని రంగాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగం కుదేలు అయ్యిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కుంటుంబం తప్ప మరెవ్వరు రియలేస్టేట్ వ్యాపారం చేయడం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు దోచుకొనుడు దాచుకొనుడు తప్ప ప్రజా సమస్యలు పట్టడంలేదన్నారు. సంవత్సరం పూర్తి అయిన నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఏ ఒక్కరిని వదలకుండా వసూళ్లు చేస్తూ పీడిస్తున్నాడని ఆరోపించారు. నియోజకవర్గంలో ప్రజలు కూడ సంతోషంగా లేరన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను ముప్పుతిప్పులు పెడుతున్నాడని విమిర్శించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పిదాలను ప్రజల్లో ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిల్లో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న వ్యతిరేకత బీఆర్ఎస్ పార్టీకి కలిసి వస్తుందన్నారు. పార్టీ కార్యకర్త నుండి నాయకుల వరకు అందరు కలిసికట్టుగా పనిచేసి ఎన్నికల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అధ్యక్షుడు క్యామ మల్లేష్, నాయకులు సీకసాయి గౌడ్, చెరుకు కిరణ్ గౌడ్, మదన్, ముద్దం వీరస్వామి యాదవ్, మహేందర్, పూజారి చక్రవర్తి గౌడ్, ధనుంజయ గౌడ్, లెక్కల విఠల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మాజీ మేయర్ పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 10): బాలాజీ హోమ్స్ పేస్ 2 కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి దంపతులకు ఘనంగా సత్కరించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ శ్రీ సాయి బాలాజీ హోమ్స్ ఫేస్ 2 కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిగురింత దంపతులను కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. పిలిస్తే పలికే చిగురింత కుటుంబం అన్ని విధాలుగా మా కాలనీకి దాదాపు అన్ని సమస్యలు కార్పొరేటర్గా మేయర్ పరిష్కరించారని తెలిపారు. అనంతరం చిగురింత వారు మాట్లాడుతూ... ఎల్లప్పుడు బడుగు బలహీన వర్గాలకే నా అండ దండాలు ఉంటాయని సభాముఖంగా తెలిపారు. కాలనీలో సమస్యలన్నీ పరిష్కరించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. పోటీ చేసిన సమయంలో ఈ కాలనీలలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అత్యధికంగా ఉండడం చూసి ప్రచార సమయంలో చాలా ఇబ్బందులు పడ్డామని అన్నారు. మీ అందరి సహకారంతో కార్పొరేటర్ గా గెలవడం మేయర్ కావడంతో రోడ్లు డ్రైనేజీలు పూర్తి చేయగలిగానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు మహిళలు కాలనీ అధ్యక్షులు కాలనీ కమిటీ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో కేటీఆర్‌కు ఘనస్వాగతం

### -పార్టీ జెండా ఎగరవేసిన కేటీఆర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 10)ః వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో చేపట్టిన రైతుదీక్షకు వెళ్తున్న సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం చేవెళ్లలో బీఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. షాబాద్ చౌరస్తాలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డితో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించి జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమోళ్ల ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మాజీ ఏఎంసీ చైర్మెన్ దేవర శ్రీధర్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మెన్లు బ్యాగరి నర్సింలు, బి.నర్సింలు, నాయకులు గుడుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, అత్తెల్లి రాఘవేందర్‌రెడ్డి, వంగా శ్రీధర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, శేఖర్, వెంకటేశ్, దర్శన్, శేరి రాజు, భాస్కర్, రామగౌడ్, మాణిక్యరెడ్డి, మాధవ్‌రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్లు అబ్దుల్‌గని, చాకలి కృష్ణ, మాజీ సర్పంచులు మోహన్‌రెడ్డి, ఎన్ను జంగారెడ్డి, భానుతేజ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ధ్వజస్తంభ పునర్ ప్రతిష్టాపన



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10) : మండలంలోని ఆరుట్ల గ్రామంలో శ్రీ వేణు గోపాల స్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునర్ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచే గణపతి పూజ, ప్రత్యేక హోమం, పూజలు నిర్వహించారు. వేదపండితుల వేద మంత్రోచ్చరణల నడుమ ధ్వజస్తంభాన్ని పునర్ ప్రతిష్టింపచేశారు. ఈఆర్యక్రమంలో గ్రామస్థులు మొద్దు సికిందర్ రెడ్డి, చీరాల రమేష్, మొద్దు సికిందర్ రెడ్డి, కావలి శ్రీను, మాడుగుల కృష్ణ, గుడిమల్ల చంద్రయ్య, మధుసూదన్‌ఎడ్డి, పున్నం రాము, వెదిరే రమణారెడ్డి, మార లక్ష్మణ్, కుమార్, సురేష్, సుంకరి ప్రవీణ్, భాస్కర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఆలయ పూజారి వేణు తదితరులు ఉన్నారు.

## క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి :ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు




ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10 ) క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి తదనుగుణంగా మెలుకువలు పాటిస్తూ విజయం వైపు సాగాలని ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము అన్నారు. ఆమనగల్లు వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. విన్నర్ గా స్ట్రైకర్స్ జట్టు- రన్నర్ గా లోకల్ స్టార్స్ జట్టు లు నిలిచాయని వారిని అభినందించారు. ఆమనగల్లు మండల కేంద్రంలో ఇండియన్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ విధానంతో ఆమనగల్లు వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్లు వాలీబాల్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ నిర్వహించారు. రెండు రోజులు నిర్వహించిన ఈ టోర్నమెంటులో మొత్తం పది జట్లు హోరా హోరిగా పాల్గొనగా విన్నర్ గా స్ట్రైకర్స్ జట్టు మొదటి స్థానంలో, రన్నర్ గా లోకల్ స్టార్స్ జట్టు నిలిచాయి. టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము, వాలీబాల్ సీనియర్ క్రీడాకారుడు మనోహర్ రెడ్డి హాజరై గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన తరహాలో వాలీబాల్ ప్రీమియర్ లీగ్ నిర్వహించడం సరికొత్తగా ఉందని ఇలాంటి టోర్నమెంటులతోనే ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జగన్ .పవన్ కళ్యాణ్, ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వగ్గు మహేష్, ఏనమల రమేష్, కోరే మహేందర్, ఆర్గనైజర్లు గోరటి దేవేందర్, కోరే రవి, సురేష్, చాంద్ పాషా, గౌస్, భరత్, మల్లేష్, వెంకట్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళకు 25వేలు ఆర్థిక సాయం...



మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10)ః మనికొండ మున్సిపల్‌లోని కొన్ని రోజుల క్రితం స్పీడ్ బ్రేకర్ మూలంగా ప్రమాదం జరుగగాఆ సుజాత అనే మహిళకు తీవ్రంగా గాయలపాలు కాగా వున్నుపూస విరిగిపోవడం జరిగింది. చికిత్స నిమిత్తం ఎంతో ఇబ్బందులు పడుతుండడంతో మణికొండ ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ మణికొండ రెడ్డి పౌండేషన్ వారికి తెలపగా వారు పాఠశాలలో చ దువుకునే సుజాత కుతూరు సాత్వికకు 25వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆ సందర్భంగా సుజాత వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కె.రామక్రిష్ణారెడ్డి, కూచికుల్ల నరేందర్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, శ్రీపతిరెడ్డి, రామసుబ్బారెడ్డి, శ రత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్యామ్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, పి. సైదిరెడ్డి, కె.రామిరెడ్డి, గణేష్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, జి.రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంద ప్రభాకర్‌కు కళారత్న బంగారు పతకం




కందుకూరు, మేజర్‌న్యూస్ (పిబ్రవరి 10): కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మంద ప్రభాకర్‌కు తె లుగు కళారత్న సాంస్కృతి సేవా జాతీయ స్థాయిలో గుర్తింపునకుగాను బంగారు నంది అవారుడ్ అచీవ్‌మెంట్ అందుకున్నారు. నగరంలోని త్యాగరాయగాన సభ చిక్కడిపల్లిలో నిర్వహించిన పురస్కరాల ప్రధానోత్సవంలో బీజేపీ నాయకులు సామెల్,సీనిప్రముఖులు పాడుతా తీయగా పేమ్ రాజ్‌బాబు చేతుల మీదుగా అవార్డు అందకున్నట్లు ప్రభాకర్ తెలిపారు.కార్యక్రమంలో అంతర్జాతీయ తెలుగు కళా రత్నాలు సాంస్కృతి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ యువి రత్నం, ధనరాజ్ ఉషారాణులు ప్రభాకర్‌ను అభినందిస్తూ, కళా రత్నాలు సంస్కృతిక సేవా సంస్థ రంగారెడ్డి అధ్యక్షులు నియమించారు. ఈసందర్భంగా సంస్థ ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సేవా కార్యక్రమాలు చేసే వారికి సమాజంలో మంచి గుర్తింపు వస్తుంది

- ముజీబ్ ఖాన్ సేవలు సూపర్
- ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి వెల్లడి





తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 10)፡ సేవ కార్యక్రమాలుచేసే వారికి సమాజంలో మంచి గుర్తింపు వస్తుంది అని, సమాజం కూడా గుర్తిస్తుంది అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు తాండూరు లొ సోమవారం నాడు జరిగిన మస్జీద్ ఈ సయ్యే ద న అలీ మరియు ముజీబ్ ఖాన్ ఆధ్వర్యంలో మజీద్ ప్రారంభం, ముస్లిం మత గురువులకు ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రమం లొ చీఫ్ విఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం మాట్లాడుతూ సేవ కార్య క్రమాలు చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అని అన్నారు. ముస్లిం మత గురువులకు ఇంటి స్థలాలు పంపిణీ చేయడానికి ముజీబ్ ఖాన్ శ్రీకారం చుట్టడం అభినందనీయం అని మహేందర్ రెడ్డి కొనియాడారు. మైనార్టీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అని అన్నారు. వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ముజీబ్ చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శం అని అన్నారు. మైనార్టీ ల అభివృద్ధి కోసం అన్నీ రకాల చర్యలు తీసుకుంటాం అని తన వంతు సహాయంగా అన్నీ చేస్తా అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రి సోదరుడైన తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ముజీబ్ సేవలను కొనియాడారు ముస్లిం మత గురువులకు ఇంటి స్థలాలు ఇవ్వడం ఎంతో గొప్ప తనం అని అన్నారు. వారి అభివృద్ధి కోసం ప్రభుత్వ పరంగా అండగా ఉంటాం అని అన్నారు. ఈ సందర్భంగా ముజీబ్ ఖాన్ అతిథులుగా వచ్చిన మహేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మనోహర్ రెడ్డి తదితరులను ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ సంపత్ కుమార్, ధార సింగ్, అభిబ్ లాల, ప్రభాకర్ గౌడ్, తో పాటు ముస్లిం మత పెద్దలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవుని భూమి కబ్జా...

- ఆందోళనలో గ్రామస్తులు
- తహసీల్దార్‌కు ఫిర్యాదు.
- పనులు అపాలంటూ తహశీల్దార్ ఆదేశం



మర్పల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి10)፡సర్వేశా మమ్మలను కాపాడాలంటూ నిత్యం పూజించే భక్తులు కోకొల్లలు కాని అలాంటి దేవుడి భూమినే కొందరు కబ్జా చేయడం విడ్డూరంగా ఉందనీ కొందరు పేర్కోంటున్నారు.వివరాలలోకెళ్ళితే... మర్పల్లి మండలంలోని రావులపల్లి గ్రామానికి చెందిన శ్రీపీతాంబరేశ్వరస్వామి పేరిట సర్వేనెంబర్162,36గుంటలు కాగా,163,1లో8,24 గుంటల భూమి ఉంది.ఇట్టి భూమిని ప్రతి ఏట కౌలుకు ఇచ్చి వచ్చే ఆదాయంతో స్వామి వారికి పూజలు ఉత్సవాలు,జాతరలు జరుపుతూ మహాశివరాత్రీకి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ స్వామి

వారికి ప్రత్యేక అభిషేకాలు జరుపుతామనీ ఆలయ కమిటి మాజీ చైర్మన్ ఇ.కిశోర్,మండల మాజీ ఉపాద్యక్షులు ఇ.అంజయ్యగౌడ్,ఆలయ పూజారీ నరేశ్‌పంతులు,కుడుగుంట ప్రభాకర్‌రెడ్డి,బొౖర ప్రబాకర్,రాంచెందర్‌ఉప్పరి జ్ఞానేశ్వర్ తదితరులు తెలిపారు.పట్టువస్త్రాలు ధరించి భక్తులకు కోరిన కోరికలు నెరవేరుస్తూ నిత్యం పూజలందుకునే శివుడే పీతాంబర్వేరుడనీ అలాంటి దేవుడి మన్యాన్ని కొందరు అన్యాక్రాంతం చేయడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూన్నారు.దేవుడి మాన్యాన్ని కొల్లగొడుతే వారికి పుట్టగతులు ఉండవని కొందరూ గ్రామస్తులు తెలిపారు.అధికారులు వెంటనే స్పందించి కబ్జాలో ఉన్న భూమిని కాపాడాలని గ్రామస్తులు కోరారు.కల్కోడ చౌరస్తా నుండి రావులపల్లి వరకు అర్‌అండ్‌బి బీటి రొడ్డు మంజూరరు జరిగిందని ఈభూమి కబ్జాకోరు రొడ్డుకు అతి దగ్గరలో కడీలు పాతి రొడ్డు వేయకుండా చూస్తూన్నాడనీ అర్‌అండ్‌బి అధికారులు సైతం స్పందించి అతనిపై చర్యలు తీసుకోవాలనీ మర్పల్లి మండల మాజీ ఉపాద్యక్షుడు అంజయ్యగౌడ్ పేర్కోన్నారు.

# కీసరగుట్ట ఆలయ ట్రస్టుబోర్డు

★ నూతన సభ్యులతో పాలక మండలి
★ ఆలయ అభివృద్ధికి ట్రస్టు బోర్డు సభ్యుల కృషి : చైర్మన్ నారాయణ శర్మ
★ ప్రమాణ స్వీకారం ఈ నెల 12న ఉదయం 10.30 గంటలకు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10)፡ మేడ్చల్ – మల్కాజి గిరి జిల్లా లోని ప్రముఖ శైవ క్షేత్రం కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు కొత్త కమిటీని దేవాదాయ శాఖ అధికారికంగా ప్రకటించింది. ప్రభుత్వ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఉత్తర్వుల మేరకు నల్ల మధుసూదన్ రెడ్డి, కౌకుట్ల కృష్ణారెడ్డి, కందాడి రాజిరెడ్డి, పోచమైన రాజు, రెడ్డబోయిన ప్రవీణ్ కుమార్, మొరుగు ముత్యాలు, జూపల్లి సాయిలు, దుందిగల్ల దుర్గాప్రసాద్ గౌడ్, సామల అమరేందర్, నల్లోల్ల కుమార్, సగ్గు అనిత, రాపోలు శంకరయ్య, పాముకుంట్ల ప్రభాకర్ గౌడ్ సభ్యులుగా నియమితులయ్యారు. అలాగే, దేవస్థానం ప్రధాన అర్చకుడు జి. వెనుతల బలరాం శర్మ ఎక్స్–అఫీషియో సభ్యుడిగా కొనసాగనున్నారు. ట్రస్టు బోర్డు సభ్యుల పదవీకాలం ఒక సంవత్సరం కాగా, ఆలయ చైర్మన్‌గా తాటకం నారాయణ శర్మ కొనసాగనున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తాటకం నారాయణ శర్మ మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి ట్రస్టు బోర్డు సభ్యులందరి సహకారంతో కృషి చేస్తాం. భక్తుల సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం అని తెలిపారు. అంతేకాక, ఈ నెల 12న బుధవారం ఉదయం 10.30 గంటలకు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరగనున్నట్టు ఆయన ప్రకటించారు.

# ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా తక్షణ పరిష్కారం చూపాలి

- అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి
- ప్రజావాణిలో 57 ఫిర్యాదుల స్వీకరణ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10)፡ ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా తక్షణ పరిష్కారం చూపాలి అని అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 57 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లా ఆఫీసర్ చంద్రావతి తో కలిసి ప్రజల సమస్యలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను సమీక్షించి, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని, వాటిపై తీసుకున్న చర్యలను నిరంతరం అప్‌డేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబందిత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ఓటర్ జాబితా విడుదల...



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10)፡రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎంపిటిసి, జడ్పీటీసీ ఓటర్ జాబితాను సోమవారం ఎంపీడీవో రామకృష్ణ నాయక్ మండల పరిషత్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలకు గాను 19,123 పురుష ఓటర్లు, 19,286 మహిళా ఓటర్లు, 4గురు ఇతర ఓటర్లు ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 38,413 ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఆనంద్, కంప్యూటర్ ఆపరేటర్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీనివాస్‌రెడ్డికి జన్మదిన వేడుకలు...



పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 10)፡పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను స్వగ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, జిల్లా యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి, తట్టెపల్లి పీఏసీఎస్ డైరక్టర్ ఉప్పరి మల్లెశం, తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి,మైనార్టీ సెల్ నాయకుడు రియాజ్, తట్టెపల్లి గ్రామ కమిటి అధ్యక్షుడు నర్సిములు , సురేష్, మైపుస్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి...



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10)፡గిరిజన తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, బ్లాక్2 అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ అన్నారు. సోమవారం ఇప్పాయిపల్లి అనుబంధ గ్రామమైన రోకటిగుట్ట తండాలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అయూబ్, మాజీ సర్పంచ్ సతీష్ నాయక్, నాయకులు బాల్ రెడ్డి, జోగు వెంకటయ్య, కృష్ణయ్య, నర్సింలు, రఘు, పోశయ్య, ఆంజనేయులు, నరసింహులు, ప్రకాష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన గరిగుట్ట పెద్దమ్మ తల్లి జాతర

## ▶▶ ఆనందోత్సవాలతో అమ్మవారి కళ్యాణం ▶▶ పటాలు వేసి, అగ్నిగుండాలు తొక్కిన శివసత్తులు







జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): గరిగుట్ట పెద్దమ్మ తల్లి జాతర నేటితో ముగిసింది. జాతరకు వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకోని మొక్కులు తీర్చుకున్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ మాదన్న గూడలో దట్టమైన అడవి, ఆహ్లాదకరమైన వాతావరణంలో గరిగుట్టపై వెలసిన పెద్దమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా జరిగింది.కరణ్ కోట్ విఠల్ బాబా ఆధ్వర్యంలో 8న శనివారం మొదలైన జాతర 10 సోమవారం నాడు కనుల పండువగా ముగిసింది. కరణ్ కోట్ విటల్ బాబా పర్యవేక్షణలో అమ్మవారి పటాలు వేసి, శివ సత్తులు అగ్నిగుండాలు తొక్కి అమ్మవారి జాతర ముగింపు పలికారు. జాతర ముగింపు సందర్భంగా అమ్మ వారి ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ అధికారులు, పహాడి షరీఫ్ పోలీసులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నగర శివారు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి జాతర వీక్షించి, పెద్దమ్మ తల్లినీ దర్శించుకోని మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, 16 వార్డు మాజీ కౌన్సిలర్ బుడుమల యాదగిరి, 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్, మున్సిపల్ జిహెచ్ఎంసి సూపర్వైజర్ కుమార్, ఆలయ నిర్వాహకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవినీతిని గద్దెదింపి డబుల్ ఇంజన్ సర్కార్‌కు పట్టం గట్టిన ఢిల్లీ ఓటర్లు

### – బిజెపి గిరిజనమోర్చా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్ మోహన్‌సింగ్‌నాయక్



నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10): అవినీతి పాలనకు చరమగీతం పాడి డబుల్ ఇంజన్‌సర్కార్‌కు పట్టంగట్టిన ఢిల్లీ ఓటర్ల తీర్పు మరువలేనిదని బిజెపి గిరిజనమోర్చా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్ మోహన్‌సింగ్‌నాయక్ అన్నారు. దేశ ప్రజలంతా ప్రధాని నరేంద్రమోది పాలనను కోరుకుంటున్నారనేందుకు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించడం పట్ల మోహన్‌సింగ్ నాయక్ హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడారు. లిక్కర్ స్కామ్ తో పాటు ఎన్నో అవినీతి దందాలకు పాల్పడ్డ నేతలకు ఢిల్లీ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పారన్నారు. ఢిల్లీలో బిజెపి గెలుపు ప్రజల విశ్వాసానికి నిదర్శనమన్నారు.ఎన్నికల తీర్పునకు భిన్నంగా డబుల్ ఇంజన్ సర్కారుకు ఢిల్లీ ప్రజలు పట్టంగట్టి చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని కొనియాడారు.అప్ నేతలు అధికారంలో ఉన్నన్ని యేండ్లు అహంభావంతో ప్రజాసంక్షేమాన్ని విస్మరించినందున్నే ప్రజలు ఈ ఎన్నికల్లో వారిని తిరస్కరించారని విమర్శించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం తెలంగాణలో బిజెపి ప్రభంజనం సృష్టిస్తుందని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మోహన్ సింగ్ వెంట మాజీ మండల అధ్యక్షుడు చేగు సుధాకర్ తదితరులు ఉన్నారు.

## పెంచిన ఇంటి పన్ను తగ్గించాలని కమిషనర్‌కు వినతి

### వివిధ కాలనీల అధ్యక్షుల తోపాటు జనరల సెక్రటరి వంటేరు నరసింహ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 10): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విపరీతముగా దాదాపు 5/6 రెట్లకు పైగా ఇంటి పన్నును పెంచడంతో ఆ పన్నులు తగ్గించాలని కమిషనర్ జ్ఞానేశ్వర్ కు వివిధ కాలనీవాసులతో కలిసి కాలనీల ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ వంటేరు నరసింహారెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. ఇట్టి పెంపును వ్యతిరేకిస్తూ మీర్పేట్ మున్సిపల్ పరిధిలో దాదాపు 36 కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఆదివారం జిల్లెలగూడ కాలనీల ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ వంటేరు నరసింహా రెడ్డి మరియు అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో సమావేశమై పెంచిన ఇంటి పన్నును వెంటనే తగ్గించాలని డిమాండ్ చేయడం జరిగింది. జి హెచ్ ఎం సి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో అనుసరిస్తున్న హౌస్ టాక్స్ పాలసీనీ అనగా సంవత్సరం రెంట్ వాల్యూ ఆధారం ప్రకారం పన్ను విధించాలని, రెంటల్ విలువ మరియు క్యాపిటల్ విలువ ను కలిపి టాక్స్ విధించకూడదని కాలనివాసులు ఈ సమావేశంలో తీర్మానిచడమైనదినీ తెలిపారు. సోమవారం సాయంత్రం ఫెడరేషన్ ప్రతినిధులు మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్‌ని కలసి వివిద కాలనీల్లో పెంచిన ఇంటిపన్ను తగ్గించాలని సంవత్సరానికి రెంట్ విలువల ప్రకారం మాత్రమే పన్ను విధించాలని కమిషనరు కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో 36 కాలనీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ శ్రావణ్‌కుమార్



కందుకూరు, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 10): పాడిపశువులకు సీజన్‌వ్యాధులు ప్రభలకుండా పాడిరైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ శ్రావణ్‌కుమార్ సూచించారు. మండలంలోని అన్నోజిగూడలో సోమవారం ఉచిత పశువైద్య, గర్భాకోశ వ్యాధి శిభిరం ప్రారంభించారు. ఈసందర్భంగా పాడి రైతలకు సూచినలు అందిస్తూ..సీజనల్ వ్యాధులు, వ్యాక్సినేషన్( గాలికుంటు నివారణ టీకాలు), ప్రాధాన్యత, పాల దిగుబడి వంటి మెలుకవలను రైతులు అందించారు. మార్కెటింగ్ పాడి రైతులు సమిష్టిగా ఏర్పడి పాలరేటును మార్చడం, పశుగ్రాస రకాలు, డైరీప్రొడక్షన్, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ప్రాధాన్యత గురించి శ్రావణ్‌కుమార్ సూచనలు, సలహాలు అందించారు. ఇట్టి శిభిరంలో 86 పశువులకు చికిత్స అందించారు. గర్భకోశ వ్యాధికి సంబంధించిన 42 పశువులకు చికిత్స అందించారు. కార్యక్రమంలో మండల పశువైద్య అధికారులు డాక్టర్ రేవతి, డాక్టర్.షాహిన్‌షేక్, సిబ్బంది ంగయ్య, మాధవి, నరేష్,అప్సర్, అరీప్,రమేష్,విరబాక్ ఒంట్ హెఫ్టర్ కంపెనీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ఢిల్లీ భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మక విజయం

### డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయి బుక్కవేణుగోపాల్



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10) : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో వెలువడిన ఫలితాలలో ఢిల్లీ ఆమ్ ఆద్మీ పార్టీ కోటలు బద్దలుకొట్టి ఘన విజయం సాధించిన శుభ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని నర్కుడ, చౌద్దరిగూడ గ్రామలలో స్థానిక నాయకులతో కలిసి బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకున్నారు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నానావల్ల కుమార్ యాదవ్, నర్కుడ మాజీ సర్పంచ్ సునిగంటి సిద్దులు, శంషాబాద్ మండల ఉపాధ్యక్షులు బూరుకుంటా సంజీవ, బీజేపీ నాయకులు ఎలాగని నగేష్ గౌడ్, మామిళ్ళ మల్లేష్, నీరటి మల్లేష్, కనకమామిడి కిట్టు,వెంకటేష్, వినోద్ కుమార్, వీరేష్, బక్క అర్జున్, సాయి కిరణ్,నడ్డిగఢ మోహన్,బక్క రమేష్,లింగం జంగయ్య,నాగమల్లి శేఖర్,శ్రీకాంత్ గౌడ్ మెడిబాయ్ శ్రీనివాస్,కుమారి భాస్కర్,మన్నే ప్రవీణ్, కిరణ్ గౌడ్,మహేష్ గౌడ్, ఎలాగల బిక్షపతి పాల్గొన్నారు.

## భార్యా భర్తల మధ్య గొడవ భర్త ఆత్మహత్య



షాబాద్ మేజర్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 10 ) :కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన షాబాద్ మండలంలో చోటు చేసుకుంది.షాబాద్ సిఐ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన గడ్డం చంద్రయ్య భార్య యాదమ్మ తో 08-02-2025 నాడు ఇంట్లో గొడవపడి నేను చెరువులో పడి చనిపోతాను అని చెప్పి ఇంట్లో నుండి బయటకు వెళ్ళిపోయాడు. భార్య యాదమ్మ చుట్టుపక్కల ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో అదే రోజు రాత్రి షాబాద్ పోలీస్ స్టేషన్ నందు తన భర్త కనిపించడం లేదని దరఖాస్తు ఇచ్చింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టగా తేదీ 10-02-2025 నాడు షాబాద్ చెరువులో ఒక వ్యక్తి మృతదేహం తేలుతూ ఉందని సమాచారం అందగా వెళ్లి చూడగా ఆ మృతదేహం గడ్డం చంద్రయ్యదిగా గుర్తించామని తెలిపారు.తదుపరి విచారణ జరుగుతుందని షాబాద్ సిఐ కాంతారెడ్డి తెలిపారు.

## ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

### –దేవర వెంకట్‌రెడ్డి, బండారి ఆగిరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 10)ః ప్రతి ఒక్కరు సేవ గుణాన్ని అలవర్చుకోవాలని చేవెళ్ల సహకార సంఘం ఛైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కుమ్మెర గ్రామానికి చెందిన మంగలి హరిశంకర్ భార్య శోభ లివర్ సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. వారి ఆర్థిక పరిస్థితి బాగాలేన్నందున మంచి మనస్సుతో మానవత్వం చాటుకుని బాధిత కుటుంబ సభ్యులకు రూ.20వేలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలని సూచించారు. బాధిత కుటుంబానికి చేవెళ్ల న్యూస్ గ్రూప్ సభ్యులు సహాయ సహకారం అందించడం అభినందనీయమని, హరిశంకర్ కుటుంబానికి తాము అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్లు పడాల రాములు, కొజ్జెంకి సత్యనారాయణ, నాయకులు బురాన్ రాజు, ప్రభు తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి ఇలాకాలో పల్లెలు వికసిస్తున్నాయి

▶▶ కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే సీఎం లక్ష్యం ▶▶ విద్య, ఉద్యోగ, వైద్యం, ఉపాధి కోసం కోట్లాది రూపాయల నిధులు మంజూర్ ▶▶ స్టడీ సెంటర్‌ల ఏర్పాటుకు పరిశీలించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి





బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 10 (మేజర్ న్యూస్): సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ ప్రాంతంలోని పల్లెలు అభివృద్ధి పరుగులతో వికసిస్తున్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను మంజూర్ చేస్తుందని తెలిపారు. విద్య, ఉద్యోగ, ఉపాధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని పేర్కొన్నారు. సోమవారం బొంరాస్‌పేట్ మండలంలోని రేగడిమైలారంలో స్టడీ సెంటర్ ఏర్పాటు కోసం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రాన్ని పరిశీలించి స్టడీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొడంగల్ నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో అభివృద్ధి పనులతో దూసుకువెళ్తుందన్నారు. హైమాస్ట్ లైట్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూర్ కానున్నట్లు తెలిపారు. గ్రామంలోని పటేల్ చెరువు కట్ట దగ్గర ఆయకట్టు నిర్మాణ పనులను పరిశీలించారు. పంట కాలువల నిర్మాణానికి నిధులు మంజూర్ చేయిస్తామని తెలిపారు. అదే విధంగా దీప్లానాయక్ తండాలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని తండావాసులు కోరడంతో త్వరలో నిధులు మంజూర్ అవుతాయని తెలిపారు. అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ పెద్దలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్‌ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాసరి చంద్రప్ప, కుమ్మరి గుండప్ప, విజయ్‌కుమార్, శ్రీనివాస్, రఘుపతిరాజు, ప్రశాంత్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## దర్గా ఉర్సు గంధోత్సవం పోస్టర్ విడుదల



కొడంగల్, ఫిబ్రవరి 10 (మేజర్ న్యూస్): కొడంగల్ పట్టణ శివారులోని షేక్ సాహెబ్ పహాడి షరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్నట్లు మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ తెలిపారు. సోమవారం స్థానిక మక్కా మస్జీద్‌లో ఉర్సు గంధోత్సవ పోస్టర్‌ను మైనారిటీ నాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ నెల 18న సాయంత్రం కొడంగల్ పట్టణంలోని మహిబూబ్ సుభాని దర్గా నుంచి గంధోత్సవ ర్యాలీ షేక్ సాహబ్ పహాడి షరీఫ్ దర్గాకు చేరుకుంటుందని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఉర్సు ఉత్సవాలకు కొడంగల్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ షఫీ అహ్మద్‌బిన్ జాబేర్, మౌలానా అబ్దుల్ కరీం అష్రఫి, సయ్యద్ ఖైరత్ అలీ ఖాద్రి, ఆసిఫ్‌ఖాన్, ఎస్ఎస్‌కే.సలీం, అహ్మద్‌ఖాన్, సయ్యద్ ఇసాక్‌పాష, సయ్యద్ హనీఫ్, జాహేద్‌హుసేన్, హబీబ్, నిసార్‌ఖాన్, రుక్మోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## హిమగిరి కాలనీలో కబ్జాకు గురైన పార్కులను పరిరక్షించాలని కమిషనర్‌కు కాలనీ వాసుల ఫిర్యాదు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 10) : హిమగిరి కాలనీలో కబ్జాకు గురైన పార్కులను మున్సిపాలిటీ స్వాదీనం చేసుకోవాలని ఆ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం కమిషనర్‌కు పిర్యాదు చేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధి జోడిమెట్ల సమీపంలోని హిమగిరి కాలనీలో పైన ఉన్న కాలనీ నుండి వస్తున్న డ్రైనేజీ నీళ్ళు మా కాలనీలో నిలిచిపోతుండడంతో భూగర్భ జలాలు కలుషితం అవడంతో పాటు దోమలు పెరిగి స్థానికులం వ్యాదుల భారీన పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, కాలనీలోని డ్రైనేజీ నీరు కిందికి పోకుండా కాలువలను కల్వర్టులను మూసివేశారని, మెఘా కంపనీ యాజమాన్యం మటిపోయడం వలన నీళ్ళు దిగువకు వెళ్ళలేక పోతున్నాయని పిర్యాదులో పేర్కొన్నారు. కాలువలను, కల్వర్టులను పునరుద్ధరించాలని, కబ్జాకు గురైన పార్కులను స్వాదీనం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, కాలనీ గౌరవ అధ్యక్షుడు గవ్వల రాములు, అధ్యక్షులు ఆకిటి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల శివరాం, ఉపాధ్యక్షులు జిల్కపల్లి బాలయ్య, ఫక్కీర్ వెంకట్‌రెడ్డి, కోశాధికారి దిడ్డిగ రమేష్, సభ్యులు కొక్కొండ దేవ సేనం చారి, చింతవంటి ఐలయ్య యాదవ్, సామల నివాస్ రెడ్డి, జాటోతు నర్సింహా, ఆకిటి భరత్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ రూరల్ బీజేపీ అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): మేడ్చల్ రూరల్ బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా పలువురు పార్టీ నేతలు ఆయనను కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో గౌరారం జగన్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరసింహ, శామీర్‌పేట మండల బీజేపీ అధ్యక్షుడు కొరివి కృష్ణ, తూముకుంట మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, శ్రీనివాస్, మహేష్, బాల్ రెడ్డి, తిరుమలేష్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం




దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 10): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమ లో గజిటెడ్ ప్రధా నోపా. ద్యాయులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. డిఈఓ రేణుకాదేవి సూచన మేరకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులసమావేశం నిర్వహించారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి మంచి ఫలితాలు తీసుకురావడం కోసం కృషి చేస్తామని స్పెషల్ టెస్టులు ప్రీ ఫైనల్ టెస్ట్ లు నిర్వహించిఫలితాలు నమోదు చేసి వారి తప్పులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ పెడతామని తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకున్నా మని పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు రోజు బడికి హాజరయ్యేటట్లు చూడాలని వారికి ఇ తర పనులు పరీక్షలు అయిపోయే వరకు చెప్పొద్దని ఉదయం 4 గంటలకు వేకప్ కాల్ కు స్పందించి తమ పిల్లలు చదువుకునేటట్లు చూడాలనీ పిల్లలకు సెల్ ఫోన్లు ఎక్కువ ఇవ్వద్దని ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులను కోరారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి కనీసం ఉత్తీర్ణతసాధించే దిశగా కృషి చేస్తామని తెలియజేశారు. తరచుగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులను కలవాలని వారి ప్రగతి గురించి అడగాలని హాస్టల్ విద్యార్థులపై కూడా వార్డెన్ పర్యవేక్షించాలని ప్రధా నోపాధ్యాయులు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదం డ్రులు అధిక సంఖ్య లో పాల్గొని తమ సంఘీ భావాన్ని తెలియ జేశారు.



## తప్పుడు ప్రచారాలు నమ్మద్దు : తుంకి రమేష్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): సంక్షేమ పథకాల అమలు విషయంలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని శామీర్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు పథకాల గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. అయితే, కొందరు సోషల్ మీడియాలో రేషన్ కార్డుల దరఖాస్తులపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందేలా చర్యలు తీసుకుంటామని తుంకి రమేష్ స్పష్టం చేశారు.

## సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలి : ఎస్ఐ మధుసూదన్ రెడ్డి



పూడుర్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 10): సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని చన్గోముల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశానుసారం సోమవారం మండల పరిధిలోని రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్ కు పిలిపించి ట్రైనీ ఎస్సై ప్రవీణ్ కుమార్ తో కలిసి వారికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు అందరితో సోదర భావంగా ఉంటూ సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు ఎన్నికల సమయంలో మిమ్మల్ని ఎవరూ కాపాడలేరు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు.

## బస్ కోసం వేచిచూస్తున్న యువతులను ఢీకొట్టిన రెడీమిక్స్ లారీ : ఇద్దరికి తీవ్ర గాయాలు






శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): :బస్ కోసం వేచి ఉన్న యువతులను రెడీమిక్స్ లారీ ఢీకొట్టిన ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. తూంకుంట మునిసిపల్ అంతాయిపల్లి గ్రామానికి చెందిన కొరివి గాయత్రి (24), కొరివి భవాని (19) నగరంలోని ఓ కాల్ సెంటర్‌లో పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం బస్ సౌకర్యం లేకపోవడంతో బిట్స్ చౌరస్తా వద్ద బస్సు కోసం వేచి ఉన్న సమయంలో, కీసర నుండి వచ్చిన రెడీమిక్స్ లారీ ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి రోడ్డు పక్కన ఉన్న ఈ ఇద్దరిపైకి దూసుకెళ్లింది. ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన వారిని నగరంలోని శ్రీకర ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత రేపింది. విషయం తెలుసుకున్న అంతాయిపల్లి గ్రామస్తులు రోడ్డుపై ఆందోళన చేపట్టారు. పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని సముదాయించడంతో రాస్తారోకో విరమించారు. రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని ప్రజలు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నూతన రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక విచారణ వేగవంతం : ఆర్ఐ శివచరణ్



యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): మండలం పరిధిలోని కొకట్ గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తు కోసం కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల విచారణ కొనసాగుతుంది మండలంలోని కొకట్ గ్రామంలో ఆర్ఐ శివచరణ్ ఆధ్వర్యంలో విచారణ సోమవారం నిర్వహించారు దరఖాస్తుదారుల వివరాలను ఆర్ఐ ఇంటింటికి తిరిగి విచారణ చేపట్టారు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు వస్తాయి అన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

▶▶ క్రిష్టయ్య కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా క ళ్యాణం ▶▶ ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,శాసనమండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్ రెడ్డి







తాండూర్ రూరల్,మేజర్ న్యూస్( ఫిబ్రవరి 10):తాండూరు మండల పరిధిలోని బిజ్వార్, బొంకూర్, గ్రామాల్లో వెలిసిన శివపార్వతుల కళ్యాణోత్సవం సోమవారం అత్యంత కన్నుల పండువగ నిర్వహించారు.శ్రీ మల్లికార్జున స్వామి 29వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో గత మూడు రోజుల నుండి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జాతరలో కార్యక్రమంలో భాగంగా ధ్వజ స్థంభం పూజ, వెండి పల్లకి సేవ, గంగా స్నానం, స్వస్తి పుణ్యాహ వచనం, నవగ్రహాల పూజ, మహా రుద్రాభిషేకం, గొలుసు తెంచుట, అగ్నిగుండం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.సోమవారం ఉదయం గ్రామంలోని మహిళలు అందరూ ప్రత్యేక అలంకరణతో బోనాలను ఊరేగించి, నైవేద్యాలతో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవాన్ని భక్తులు ఆసక్తిగా తిలకించారు.ఈ కళ్యాణోత్సవానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,శాసన మండలి చిప్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డిలు హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలను కురువ చిలకమ్మా, బాలమ్మ,కుర్వ విజయ క్రిష్టప్ప, కురువ శ్రీలత బసంత్ కురువ మమతా బాలరాజ్, కురువ శిరీష,మహేష్ , గత మూడు రోజుల నుండి శివపార్వతులకు కళ్యాణోత్సవ ఏర్పాట్లు చూసుకున్నారు. అనంతరం కురుమ సంఘం నాయకులను పూజారి పాండు నరసింహులు, జన్య వెంకటేష్, కొంపల్లి శ్రీనివాస్, సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాండూరు మండల పార్టీ అధ్యక్షులు జన్నె నాగప్ప, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, కోతి గోపాల్, జగదీష్,ఉదయ్ భాస్కర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సాయిలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమతా కుంభ్ 108 దివ్యదేశాల తృతీయ బ్రహ్మోత్సవాలు







శంషాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10) : శంషాబాద్ మండల పరిధిలోని శ్రీరామనగరం ముచ్చింతల్లో సమతా మూర్తి మహా కుంభలో భాగంగా 108వ దేశాల బ్రహ్మోత్సవాలు ఘనంగా పరిధిలోని. దీనిలో భాగంగా మొదటి రోజుసుప్రభాతం ఉదయం సుప్రభాత గోష్ఠితో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. యాగశాలలో చినజీయర్‌స్వామి మార్గనిర్దేశంలో అర్చక స్వాములు, రుత్విక్‌లు, వేద విద్యార్థులు, భక్తులు కలిసి ధ్యాన పద్ధతిని నేర్చుకున్నారు. ధ్యానాన్ని ప్రారంభించే ముందు స్వామివారి పూర్వాచార్యుల అనుగ్రహాన్ని మనస్సులో భావన చేస్తూ, భౌతిక శరీరాన్ని, మనస్సుని, ఇంద్రియాలను ఎలా పరిశుద్ధం చేసుకుని హృదయంలో ఉన్న భగవంతునిపై ఏకాగ్ర దృష్టి పెట్టాలో వివరించారు. ఉషోదయంతో ప్రకాశిస్తూ ఉండే ఆ పవిత్ర యాగభూమిలో ఆచార్య సన్నిధిలోజరిగిన ధ్యాన ప్రక్రియ అందరిలో ఒక దివ్యశక్తి ఉత్సాహాన్ని దీనిలో భాగంగా అష్టాక్షరీ మంత్రజపం ధ్యాన సమయంలో స్వామివారు అష్టాక్షరీ లఘుజప విధానాన్ని అనుగ్రహించారు. జపం ఎలా చేయాలి, జపంలో భావన ఎలా చేయాలి?... వీటిని చేయడం వల్ల కలిగే భావశుద్ధి ఎలా ఉండాలన్నది వివరించారు. భగవంతుని మన హృదయ కమలంలో ఆయన దేవేరులు, నిత్యసూరులతో పాటు ఆసీనులైనట్టు భావించాలన్నారు. మనం జపించే మంత్రం కేవలం చెవులకు మాత్రమే వినిపించేలా ఉచ్చరిస్తూ జపం చేసుకోవాలని చెప్పారు. సేవాకాలం ధ్యానం తర్వాత ఆరాధన, సేవాకాలం, శాత్తుముఱై పూర్తి చేసుకుని వేద విన్నపాలతో యాగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తీర్థగోష్ఠి

స్వామివారు స్వయంగా వచ్చిన భక్తులందరికీ తీర్థాన్ని అనుగ్రహించారు. ఈ తీర్థం తీసుకున్నవారంతా ఆరోగ్య సమస్యలు తగ్గాయని చెబుతారు. అంతేకాకుండా కార్యకర్తలకు రోజంతా ఉత్సాహంతో సేవ చేసుకునే శక్తిని ఈ తీర్థం నింపింది. ఎన్ని గంటల పాటైనా స్వామివారు ఎంతో ఓర్పుతో భక్తులందరికీ తీర్థం అందించేవారు. యాగానికి వచ్చిన భక్తులు కూడా ఇది ఒక శ్రియఃపతికత్ ఔషధమని తాపత్రయాలని తరిమికొడుతుందని విశ్వసిస్తూ తీర్థాన్ని స్వీకరించేవారు. ఆ తర్వాత నిత్యపూర్ణాహుతి, బలిహరణ కార్యక్రమాలు జరిపించారు. ధ్వజారోహణము

అగ్నిప్రతిష్ఠ పూర్తయ్యాక సమతామూర్తి ఎదురుగా ఉన్న గరుడ ధ్వంజం దగ్గరికి స్వామివారు రుత్విక్‌లతో కలిసి వచ్చి గరుడ పటాన్ని ఆవిష్కరించారు. శ్రీమన్నారాయణుని వాహనమైన గరుత్మంతుని ఒక వస్త్రంపై చిత్రించి, ధ్వజస్తంభంపై ఎగురవేశారు. తర్వాత గరుత్మంతుని పర్యవేక్షణలో భేరీ తాడన పూర్వతకంగా సకల దేవతలను ఆహ్వానించారు. దేవతలకు ప్రీతి కలిగించే రాగాలతో, ప్రత్యేకమైన తాళగతులతో భక్తుల హృదయాలను ఆనంద తరంగితం చేసింది. ధ్వజారోహణ కార్యక్రమానికి దివ్యసాకేతంలోని రాముడు సూర్యప్రభ వాహనంపై వచ్చి కార్యక్రమ పెద్దగా ఉండి, శుభారంభం కావించాడు. ఈ సందర్భంగా స్వామివారు తమ సందేశంలో 108 దివ్య దేశాల్లో ఉన్న పెరుమాళ్లకు అధిపతి అయిన శ్రీరామచంద్రుడు దగ్గరుండి అందరినీ నడిపిస్తారని అన్నారు. గరుడ ప్రసాదం గరుడపటావిష్కరణ సందర్భంగా ఒక విశేష ప్రసాదాన్ని ముద్దలుగా చేసి ఎగురవేస్తూ స్వామివారికి నివేదించారు. చాలా శక్తివంతమైన ప్రసాదం ఇది. సర్పదోషాలున్న వారికి, సంతానం లేని స్త్రీలకు ఈ ప్రసాదం ఆ దోషాన్ని పోగొడుతుందని చెబుతారు. స్వామివారే స్వయంగా సంతానార్థులైన దంపతులకు స్వయంగా ప్రసాదం అనుగ్రహించారు. అనంతరం సమతామూర్తి నుంచి యాగశాల వరకు సాకేతరామచంద్ర ప్రభువుకు సూర్యప్రభ వాహన సేవ నిర్వహించారు. తర్వాత యాగశాలలో ఉదయం నిత్యపూర్ణాహుతి పూర్తయింది. అగ్నిప్రతిష్ఠ బ్రహ్మోత్సవాలకి జరిపే యాగానికి దినకరుడి దివ్యతేజమే శ్రీవారి సంకల్పబలంతో హోమాగ్నిగా ఆవిర్భవింపజేశారు. సూర్యకాంతిని ఒక భూతద్దం ద్వారా కేంద్రీకరిస్తారు. కేవలం ఒకట్రెండు నిమిషాల్లోనే అగ్నిని ఆవిర్భవింపజేయడం అద్భుతమనే చెప్పాలి. ఈ అగ్నిని 9 కుండాలలో విస్తరింపజేసి, యాగం మహాపూర్ణాహుతి అయ్యే వరకు సంరక్షించుకుంటూ హోమాలు జరిపించారు.

## 2నెలలుగా వెలగని వీధిలైట్లు....

# జనం ఇక్కట్లు..



శంకర్‌పల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10): ఒకప్పుడు తెలంగాణ ప్రభుత్వం 24 గంటల క రెంటు ఇవ్వడంలో ఎంతో ప్రాధ్యానతను సంతరించుకున్న విషయం అందరికి తెలిసిందే కాని ప్రభుత్వాలు మారిన తరువాత ప్రజలు పడే ఇక్కట్లు చూస్తూంటే అధికారులను ఎలా ప్రశ్నించాలో అర్థం కావడం లేదు. శంకర్‌పల్లి మండలంలోని మోకిలా విలేజ్‌లో మెయిన్‌రోడ్‌పై ఉన్న వీధి లైట్లు గత రెండు నెలలుగా వెలగడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోద్దున నుండి పని చేసుకునే ఇంటికి చేరుకునే మహిళలకు కనీసం చీకట్లో వీధిలైట్లు కూడా వెలగకపోవడంతో బిక్కు బిక్కు మంటూ ఇంటికి చేరుకుంటున్నారు. చీకట్లో చైన్ స్నాచింగ్, కిడ్నాప్‌లు జరిగిన ఎవ్వరికి కనపడదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలు మార్లు అధికారులను విన్నవించుకున్నా ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. విద్యుత్ అధికారులు మొయిన్‌రోడ్డు మీదనే లైట్స్ రాకపోతే ఇలా అలసత్వం ప్రదర్శిస్తున్నారంటే, ఇక చిన్న చిన్న సందులు, గల్లీలలో పరిస్థితి ఎంటో అర్థం అవుతుంది అనుకుంటా. ప్రజా ప్రతినిధులు సైతం నోటికి తాళం వేసుకొని ఉండటం గమనర్హం. ఏది ఏమైనా ఉన్నాతాధికారులు పట్టించుకొని విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించి, స్థానికులకు మంచి వసతులు కల్పిస్తారని కొరారు.



# నిజాయితీ చాటుకున్న కీసర 108 సిబ్బంది

▶▶ ప్రమాదానికి గురైన వ్యక్తి కుటుంబానికి అతని వస్తువులను అందించిన 108 సిబ్బంది ▶▶ అటు గాంధీ వైధ్యులు, ఇటు క్షతగాత్రుడి కుటుంబసభ్యులు ప్రశంస



కీసర,మేజర్‌న్యూస్: కీసర 108 సిబ్బంది వైధ్య సేవలను అందించడమే కాదు వారి నిజాయితీని నిరుపించుకోవడంలో ఏ మాత్రం తీసిపోవడం లేదు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు కీసర 108 ఈఎంటి రవి, పైలెట్ అంజనేయులు క్షతగాత్రులను కాపా డేందుకు ఎంతో తాపాత్రయ పడుతు 108వాహనంపై ప్రజల్లో ఎంతో నమ్మకంను పెంచుతున్నారు. కాగా కీసర ఔటర్ రింగ్ రోడ్డు వద్ద బైక్ అదుపుతప్పి యువకుడికి తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షేత్రగాత్రుని బందువులకు సమాచారం అందించగా వారు తెలిపిన వివరాల ప్రకారం వెంకట రాజు,32 సంవత్సరాల వయస్సు గల యువకుడు ఆదివారం ఉదయం ఈ.సి.ఐ.ఎల్ నుండి భువనగిరికి తన తోటి పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వెళ్లారు. వేడుకలు జరుపుకొని తిరిగి వచ్చే సమయంలో రాత్రి సుమారు పది గంటల సమయంలో తన బైక్ మీద ఈ.సి.ఐ.ఏల్‌కు వేళ్తుండగా కీసర ఔటర్ రింగురోడ్డు వద్దకు చేరుకోగానే బైక్ అదుపుతప్పి రింగ్ రోడ్డు పక్కన ఉన్న కల్వర్టులో పడిపోయింది. దీంతో తలకు బలంగా గాయాలు కావడంతో అతను అపస్మారక స్థితిలోకి వెళ్లగా స్థానికులు ప్రమాదంను గుర్తించి వెంటనే 108 కు సమాచారం అందించగా అక్కడికి చేరుకున్న కీసర 108 సిబ్బంది చిత్రం రవి, పైలట్. ఆంజనేయులు వెంటనే హుటాహుటిన క్షత గాత్రున్నీ అంబులెన్స్‌లోకి తీసుకోని వెంటనే రక్త స్రవాన్ని అరికట్టి ఆక్సిజన్ అందిస్తూ ప్రాణ ప్రాయం నుండి తప్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి నగరంలోని ఓ ఆసుపత్రి తరలించి అతని వద్ద లభించిన బంగారపు గొలుసు, బంగారపు ఉంగరం మరియు మొబైల్ ఫోన్, పర్సులో ఉన్న 1850 /- రూపాయలను భద్రపరచి క్షత –గాత్రునీ కుమారుడు ధనుంజయ్‌కు హాస్పిటల్ లో నిజాయితిగా అప్పగించారు.ఈమేరకు కీసర 108 సిబ్బంది ఈఎంటి చిత్రం రవి, పైలెట్ ఆంజనేయులు లను వారి కుటుంబ సభ్యులు, మరియు గాంధీ హాస్పిటల్ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

# శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి స్థానిక సమస్యలపై స్పందించాలి

▶▶ స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి విజ్ఞప్తి ▶▶ భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి




స్థానిక శాసన సభ్యురాలు సబితా రెడ్డికి విజ్ఞప్తి.




సమస్యలపై స్పందించాలని పత్రికల ద్వారా తెలియజేయుట.

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 10):మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి స్థానిక సమస్యలపై స్పందించాలని బడంగ్పేట్ భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామం బిజెపి పార్టీ కార్యాలయం నందు సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ... గత కొంత కాలంగా వివిధ డివిజన్లలో ఓపెన్ స్థలాలు పార్కు స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని సాక్షాత్తు ప్రభుత్వ అధికారులే వాటికి అక్రమ పద్ధతిన ఇంటి అనుమతులు ఇస్తున్నారని టౌన్ ప్లానింగ్ అధికారి మున్సిపల్ రికార్డుల ప్రకారం అర్టి స్థలాలను ఊపిరి పార్కు స్థలాలుగా చూపుతూనే మరో పక్క వాటికి ఇంటి నిర్మాణం అనుమతులు ఇస్తున్నారని విమర్శించారు. 31వ డివిజన్లో మున్సిపల్ కాలనీ లేఅవుట్ లో 5,100 గజాలు బాలాజీ నగర్ లేఅవుట్ లో 400 గజాలు 31వ డివిజన్ ఎం సి ఆర్ కాలనీలో 200 గజాలు 23వ డివిజన్ మారుతి నగర్ లేఅవుట్ లో 2,200 గజాలు 19వ డివిజన్ లో గాయత్రి హిల్స్ లేఅవుట్ లో 400 గజాలు 18వ డివిజన్ అయోధ్య కాలనీ లే అవుట్ లో1,600 గజాలు మొత్తం దాదాపు 11,500 గజాల ఓపెన్ స్థలాలు పార్కు స్థలాలను ఇటీవల కాలంలో కొందరు ఆక్రమించుకొని అక్రమ పద్ధతిన ఇంటి నిర్మాణాలు పొంది నిర్మాణాలు కట్టడాలు చేపడుతున్నారని వీరందరూ సామాన్య అమాయక ప్రజలు కాదు పెద్ద పెద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారులని కోట్ల విలువచేసే స్థలాలను కొందరు అధికారుల ప్రోత్సాహంతో కాజేస్తున్నారని ఇట్టి విషయమై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా ప్రభుత్వ అధికారులు స్పందించడం లేదని అలాగే కార్పొరేషన్ లో అభివృద్ధి పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని అన్నారు. ఎస్ ఎన్ డి పి నాలా పనులు పెద్దబావి మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద ఇరిగేషన్ నాలా ఆక్రమణకు గురైన కారణంగా ఎగువ ప్రాంతం నుండి మురికి నీళ్లు వర్షపు నీళ్ళు దిగువ ప్రాంతానికి పోకుండా అక్రమ కట్టడాలు నిర్మించి నందువల్ల ఏడాదికాలంగా పనులు పూర్తిగా నెగిపోయాయని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో వివిధ డివిజన్లో గత ప్రభుత్వాలు విధించిన వివిధ జోన్ల కారణంగా ప్లాట్ యజమానుదారులు ఇంటి నిర్మాణం చేసుకోవడానికి వీలు లేకుండా పోయిందని ఆరోపించారు. దొడ్డిదారిన అక్రమ పద్ధతిన స్థానిక నాయకులకు అధికారులకు లంచాలు చెల్లించి ఇంటి నిర్మాణం చేసుకొని వాటి డోర్ నెంబర్లు తెప్పించుకునే పరిస్థితి ఏర్పడింది ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఆ జోన్ ల ప్రభుత్వ అధికారుల చేత ఎత్తివేయించాల్సిందిగా స్థానిక శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం ప్రతిపాదించిన రేడియల్ రోడ్డు 26 నెంబర్ మందమల్లమ్మ చౌరస్తా నుండి నాదర్గుల్ మీదగా ఓ ఆర్ ఆర్ వరకు 150 అడుగుల వైశాల్యంతో నిర్మించుటకు ప్రతిపాదించారు. కానీ ఇటీవల కాలంలో తమరి ఆదేశానుసారం బడంగ్పేట్ కౌన్సిల్లో 100 అడుగులకు కుదిస్తూ తీర్మానం చేశారని అందుకు తగ్గట్లుగా ప్రభుత్వ నిర్మాణాలు మున్సిపల్ కార్యాలయం జిల్లా గ్రంథాలయ భవనం కార్పొరేషన్ క్రీడా ప్రాంగణం ప్రజా మరుగుదొడ్లు 100 అడుగులలోపే సెట్ బ్యాక్ నిర్మించారని తెలిపారు. కానీ రోడ్డుకి ఇరువైపులా ఉన్న ప్లాట్ యజమానులు ఇంటి నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకుంటే మున్సిపల్ అధికారులు, హెచ్ ఎం డి ఏ అధికారులు 150 అడుగుల వరకు అనుమతి ఇస్తున్నారని ప్రభుత్వ భవనాలకు ఒక నిబంధన ప్రైవేటు భవనాలకు మరొక నిబంధన అంటూ స్థానికంగా ఉన్న ప్లాటు ఓనర్లు అక్రమ పద్ధతిన, పాత ప్రజాప్రతినిధులు, పాత అధికారుల సంతకాలతో నిర్మాణ అనుమతులు పొంది, దొడ్డి దారిన నిర్మాణాలు చేపట్టి డోర్ నెంబర్లు పొంది ప్రభుత్వ ఖజానాకు లక్షలలో కోట్లలో గండి కొడుతున్నారని తెలిపారు. మెయిన్ రోడ్డు 100 అడుగులా...150 అడుగుల స్పష్టత ఇవ్వాలని బడంగ్పేట్ కార్పొరేషన్లోని ఇటీవల కాలంలో కార్పొరేషన్ నిధులు లేకపోయినా గత కౌన్సిల్ కోట్లాది రూపాయల పనులను ఎజెండాలో పొందుపరిచి కౌన్సిల్ అనుమతి పొంది అట్టి పనులకు టెక్నికల్ అనుమతులు రాకుండానే టెండర్ ప్రక్రియ పూర్తికాకుండానే ఇష్టారీతిన సంబంధిత కాంట్రాక్టర్లకు నామినేషన్ పద్ధతుల పనులను అప్పగిస్తున్నారని చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆవేదనతో వెల్లబుచ్చారు. సదర్ కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకం పనులు చేస్తున్నారని అన్నారు. కొన్నిచోట్ల జరిగిన పనులకే మళ్లీ టెండర్లు పిలుస్తున్నారని అత్యవసర సందర్భంలో తీసుకోవలసిన చిన్న చిన్న పనులకు సైతం లక్షలలో కోట్లలో బిల్లులు చూపిస్తూ ప్రభుత్వ ఖజానా దుబారాగా ఖర్చు పెడుతున్నారని అన్నారు. ఇటీవల కాలంలో తమరు కార్పొరేషన్ పర్యటనకు అనేక సందర్భాలలో గత ప్రభుత్వం ఇచ్చినటువంటి ప్రత్యేక నిధులు 50 కోట్ల రూపాయలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిన దాని పత్రిక ముఖ్యంగా మీరు అన్విషయాలను తెలియజేస్తున్నాను అన్నారు. ఈ ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేయని పక్షంలో కార్పొరేషన్ ప్రజలందరూ చింతిస్తూ అందుబాటులో ఉన్న నిధులతో అభివృద్ధి జరిగినా కాస్త ఆలస్యమైన పర్వాలేదు కానీ కార్పొరేషన్ లో దాదాపు 40 కోట్ల పైన ఓపెన్ స్థలాలు పార్కు స్థలాలు ఆక్రమణకు గురి అయితే విలువైన ఆస్తిని కార్పొరేషన్ ప్రజలకు అందించిన వారవుతారని విన్నవిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ కార్పొరేషన్ 1,2, అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డి తర్రి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి

★ గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10)ఃసంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలన్ని విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... యావత్ భారతదేశంలో 15 కోట్ల జనాభా కలిగిన బంజారా లంబాడీలు ఉన్న ప్రత్యేకంగా తెలంగాణలో 40 లక్షల జనాభా కలిగిన గిరిజనుల ఆరాధ్య దైవం అయినటువంటి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15న అధికారికంగా సెలవు ప్రకటించాలని అలాగే జయంతికి నాలుగు కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలి విద్యా ఉద్యోగాల్లో ను గిరిజనులు వెనుక పడుతున్నారని అలాగే తండాలకు గ్రామ పంచాయతీలుగా నామకరణం మాత్రమే చేశారు. వాటిని రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలి, ప్రతి గ్రామ పంచాయతీకి 10 కోట్ల నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

# వైభవంగా ఓంకారేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ స్థాపన మహోత్సవం






కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10)ఃకుల్కచర్ల మండల కేంద్రంలోని నిర్మించిన ఓంకారేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం అలంపూర్ పీఠాధిపతి చేన్నబసవ ప్రభు మహాస్వామి చేతుల మీదగా యంత్ర ప్రతిష్ట, విగ్రహాల ప్రతిష్టాపన, ధ్వజస్తంభ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకుడు, కుల సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎం సోదరుడైన తిరుపతి రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నేతలు

★ వివిధ ప్రోగ్రామ్స్ లల్లో పాల్గొన్న తిరుపతి రెడ్డి




తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10)ః రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడైన తిరుపతి రెడ్డి సోమవారం నాడు తాండూరు టౌన్లో జరిగిన వివిధ కార్యక్రమాలల్లో పాల్గొన్నారు. ముందుగా తాండూరు లోని హైదరాబాద్ రోడ్ మార్గంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ఇక్కడికి చేరుకున్న తిరుపతి రెడ్డి కి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు స్వాగతం పలికారు కార్యాలయంకు చేరుకున్న తిరుపతి రెడ్డి ఎమ్మెల్యేతో, ఇతర నేతలతో పలు విషయాలపై ముచ్చటించారుఈ సందర్భంగా తిరుపతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లొ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ సంపత్ కుమార్, ధారసింగ్, ప్రభాకర్ గౌడ్, విద్యాసాగర్, శోభ రాణి ఉన్నారు.

# పాంబండ ఆలయ కార్య నిర్వహణాధికారిగా బాల నర్సయ్య బాధ్యతలు స్వీకరణ



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 10)ఃకుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఇప్పటివరకు విధులు నిర్వహిస్తున్న కార్యనిర్వహణ అధికారి జి సుధాకర్ బదిలీపై వెళ్ళారు. ఆయన స్థానంలో కొత్తగా కార్య నిర్వహణాధికారిగా జి. బాల నర్సయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు, దేవాలయ అర్చకులు పాండుశర్మ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర కాలనీలో వృద్ధురాలు అదృశ్యం....

★ సమాచారం తెలిస్తే పోలీసులను సంప్రదించగలరు



కీసర, మేజర్ న్యూస్( ఫిబ్రవరి, 10): ధమ్మాయిగూడ మున్సిపల్, కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని రామలింగేశ్వర కాలనీలో 69 ఏళ్ల గుగులోత్ మంగమ్మ (గృహిణి) అదృశ్యమయ్యారు.ఫిబ్రవరి 7న ఉదయం 9:30 గంటలకు కుమారుడు గుగులోత్ నర్సింహ నాయిక్ తల్లి ఇంటికి వెళ్లగా, ఆమె కనిపించలేదు. బంధువులు, పరిచయస్తులను సంప్రదించినా ఫలితం లేకపోయింది. ఫిబ్రవరి 8న ఉదయం 7:30 గంటలకు గ్రామస్థుడు వెంకటయ్య చీర్యాల ఆర్చ్ వద్ద మంగమ్మను బండ్లగూడ వైపు వెళ్తూ చూశానని తెలిపాడు. కానీ కుటుంబ సభ్యులు ఆమెను ఇప్పటికీ గుర్తించలేకపోయారు.నర్సింహ నాయిక్ ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు క్రైం. నం. 138/2025 కింద కేసు నమోదు చేసి, సబ్ ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాస్ రెడ్డి (ఫోన్: 8712662113) నేతృత్వంలో దర్యాప్తు చేపట్టారు.

అదృశ్య మహిళ వివరాలు: పేరు: గుగులోత్ మంగమ్మ, వయస్సు: 69 ఏళ్లు, ఎత్తు: 5 అడుగులు, వర్ణం: గోధుమరంగు, దుస్తులు: గోధుమరంగు చీర, ముఖం: ఓవల్ ఆకృతి.

మంగమ్మ గురించి ఏవైనా సమాచారం తెలిసిన వారు తక్షణమే కీసర పోలీస్ స్టేషన్ను సంప్రదించాలి.

## చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి ప్రజాస్వామ్యానికే మాయనిమచ్చ-బండారి రాధిక



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః చిలుకూరులోని చారిత్రాత్మకమైన శ్రీ చిల్కూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్‌మీద కొందరు గుర్తు తెలియని దుండగులు దాడి చేయడం ప్రజాస్వామ్యానికే మాయనిమచ్చఅని,ఇలాంటి దాడికి పాల్పడిన నిందితులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని బి.జె.పి. గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారి రాధిక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కార్వాన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బండారి రాధిక మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో దాడులకు,దౌర్జాన్యాలకు తావులేదని, ఇలాంటి దాడులను ప్రజాస్వామ్యవాదులందరు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. చిలుకూరు దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ ఇక్కడి దేవాలయాన్ని ఎంతో అద్భుతంగా నిర్వహిస్తూ, దేవాలయానికి విచ్చేసే,భక్తులకు తగిన హితోపదేశంచేసి, వారిని భక్తి,అధ్యాత్మిక మార్గంలోకి తీసుకురావడంలో ఎంతో విశేషంగా కృషి చేస్తున్నారని ఆమె గుర్తు చేశారు. భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలకు పెద్దపీటంవేసి, ఇక్కడి దేవాలయాన్ని ఎంతో క్రమశిక్షణతో నిర్వహించి, భక్తులనుంచి విశేష ఆదరణను చూరగొంటున్న రంగరాజన్‌మీద దుండగులు ఏకంగా దాడికి దిగడం వెనుక మతోన్మాదుల కుట్ర దాగి ఉందని,ఈ దాడిని ప్రతి ఒక్కరు ఖండిస్తున్నారని ఆమె చెప్పారు. భక్తికి,అధ్యాత్మిక బోధనకు ప్రధాన కేంద్రంగా భాసిల్లుతున్న చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ చేస్తున్న కృషిని,గుర్తు తెలియని మతోన్మాద దుండగులు ఆయనమీద దాడికి పాల్పడ్డారని, రంగరాజన్‌మీద దాడికి పాల్పడిన నిందితులను పోలీసు యంత్రాంగం సత్వరమే పట్టుకుని,వారిని కఠినంగా శిక్షించాలని బండారి రాధిక రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం : కార్పొరేటర్ మాజీ మార్తా వాణి ప్రసాద్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : సమస్యలు లేని డివిజన్ గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, అందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక వసతులు కల్పినకు ఎల్లవేళలా కృాఎషి చేస్తున్నామని మాజీ కార్పొరేటర్ మార్తా వాణి ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం లేక్ వ్యూ కాలనీవాసులు, అంబీర్ లేక్ వాకర్స్ అసోసియేషన్, మైత్రి లేక్ వ్యూ అపార్ట్మెంట్ సభ్యులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 6వ మాజీ కార్పొరేటర్ మార్తా వాణి ప్రసాద్ సేవలకు గాను ఘన సన్మానం చేసి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మార్తా వాణి ప్రసాద్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న ప్రతి సమస్యను ప్రజలు తన దృాఎష్టికి తీసుకురాగానే వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి ఎప్పటికప్పుడు ఆ సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చూపేందుకు నిరంతరం కృాఎషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, మైత్రి అసోసియేషన్



సంజయ్, ఇండియా లింక్ వ్యూ ఫ్రెంట్ రేవతి, హరిబాబు, కాంగ్రెస్ పార్టీ లీడర్ మధుసూదన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ లీడర్ జస్వంత్ పాల్గొనడం జరిగింది.

## జాంబాగ్ యాదవ సంఘం భవనంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జి,మేజర్‌న్యూస్‌ః జాంబాగ్‌లోని యాదవ సంఘం భవనంలో ఆదివారం అగర్వాల్ మానవ సేవా మంచ్, జాంబాగ్ యాదవ సంఘంల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ విచ్చేసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో బి.జె.పి. గోల్కొండ జిల్లా అధ్యక్షులు వి. పాండు యాదవ్, విఠోటా దేవాలయ కమిటీ అధ్యక్షులు వి. కిషన్ యాదవ్,గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం అధ్యక్షులు బోయిని వెంకటేష్ యాదవ్,కోశాధికారి ఏషం మనీష్ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 300 మందికి ఉచితంగా వైద్య చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్,స్వరూప్,ఏషియన్,ఈ.ఎన్.టి.,కేర్,ఎన్.కె.డెంటల్ ఆసుపత్రికి సంబంధించిన వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి పన్నులను ఆన్‌లైన్‌లో వచ్చేలా చెయాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన బీజేపి నాయకులు

జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని అన్ని నివాసాలకు ఇంటి పన్నులు తీసుకోడంతో పాటు ఆన్‌లైన్‌లో ఇంటి యజమాని పేరు వచ్చేలా చూడాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ అధ్యక్షులు కమల్, కర్లపూడి జోగారావు ఆధ్వర్యంలో గ్రామకంఠంలో నిర్మించి నివసిస్తున్న నివాసాలకు చెల్లించిన ఇంటి పన్నులను ఆన్‌లైన్‌లో వచ్చేలా చెయాలని కోరుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యలయంలోని ప్రజాదర్బార్‌లో అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. 2018, 19, 20వ సంవత్సరంలలో చెల్లించిన పన్నులకు ఇంటి పేరు చేర్చకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని, నల్లా కనెక్షన్ వంటి సౌకర్యాలు కల్పించడంలేరని తెలియజేశారు. ఇంటి పన్నులను ఆన్‌లైన్లో వచ్చే విధంగా అవకాశం కల్పిస్తే రిజిష్ట్రేషన్ చే యించుకుంటారని, మున్సిపల్‌కు మరింత ఆదాయం పెరుగుతుందని విన్నవించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో



ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు మహేందర్‌యాదవ్, నాయకులు లిఖిత , రామునాయక్, వెంకన్న, బొమ్మ యాదగిరి, వంశీ, అనీల్, రాజు, ఇలైకుమార్, శ్రీనివాస్, మహేశ్వరి తదితరులు ఉన్నారు.

## ప్రజావాణికి 1561 ఆర్జీలను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 1561 ఆర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కదిరవన్ పలాని,ముకుందరెడ్డిలు పాల్గొని ప్రజలనుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమకు అందజేసిన ఆర్జీలను సంబంధిత జిల్లా అధికారులు సత్వరమే సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రధానంగా సివిల్ సప్లయ్‌కు సంబంధించి 743,గృహ నిర్మాణకు సంబంధించి 735 ఆర్జీలు,పెన్షన్లకోసం 55 ,డి.ఈ.ఓ. కార్యాలయానికి 4,ఇతర శాఖలకు సంబంధించి 24 దరఖాస్తులు అందినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,జిల్లా అధికారులు ఆర్. రోహిణి,జి. ఆశన్న,కోటాజీ,డి.ఎం.హెచ్.ఓ.డా. జె. వెంకటి,సుబ్రమణ్యం ,ఇలియాజ్ అహ్మద్,రాజేందర్,శ్రీరామ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కీసర వైన్స్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

### కే సు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న కీసర పోలీసులు



కీసర,మేజర్‌న్యూస్‌ఃకీసరలోని రామ లింగేశ్వర వైన్స్ షాపులో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభించిందని కీసర సిఐ కె.శ్రీనివాస్ మీడియాకు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి... సుమారుగా వయస్సు 35-40 కలిగిన ఓ వ్యక్తి కీసరలోని రామలింగేశ్వర వైన్స్‌లో అపస్మారక స్థితిలో పడిపోయిన్నట్లు తెలిపారు. గమనించిన వైన్స్‌కు వచ్చిన మద్యంప్రియులు డయల్ 100 నంబర్ ద్వారా సమాచారాని అందించగా కీసర పోలీసులు అక్కడికి చేరుకొని హాస్పిటల్ కు తరలించగ డ్యూటి డాక్టర్ పరీక్షించి చనిపోయినట్టు నిర్ధారించినారు. మృతిచెందిన వ్యక్తి గ్రే కలర్ షర్ట్ , బ్లూ కలర్ జీన్స్ దరించి ఉన్నాడని ఈమేరకు అతడి మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించి గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మృతదేహం ఫోటో గుర్తించిన వారు ఆచూకీ ఎవరికైనా తెలిసినచో కీసర పోలీస్ స్టేషన్ కుగాని, లేదా రాచకొండ కంట్రోల్ రూంకి వివరములు కీసర సిఐ శ్రీనివాస్, ఎస్ఐ వెంకటేశ్‌లు కోరారు. వివరాలు తెలుపవలసిన ఫోన్ నెంబర్లు 8712662191, 8712662115, 8712662109.

## పారిశుధ్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి :నారని కవిత శేఖర్ గౌడ్



తుర్కయంజాల్ మేజర్ న్యూస్,(ఫిబ్రవరి 10) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని 19వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ నారని కవిత శేఖర్ గౌడ్ అన్నారు. కౌన్సిలర్ గా సంవత్సరాల కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని కమ్మ గూడలో పారిశుధ్ధ్య కార్మికులను, కార్యాలయ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా కవిత శేఖర్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిసరాల పరిశుభ్రతకు పాటుపడుతున్న పరిశుధ్ధ్య కార్మికులకు రుణపడి ఉంటానన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో వార్డు అభివృద్ధికి సహకరించిన 19వ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాసరి సుధాకర్ రెడ్డి, రాయబండి వెంకటేష్ చారి,నాగిరెడ్డి, కాలనీల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యామైన డయాలసిస్ సేవలు మరింత చేరువలో

### -అపోలో డయాలసిస్ క్లినిక్ ప్రారంభం-ఎన్‌ఎస్‌ఆర్ హాస్పిటల్ వరంగల్






హైదరాబాద్, మేజర్ న్యూస్: అపోలో హెల్త్, లైఫ్‌స్టైల్ లిమిటెడ్‌కు అనుబంధంగా ఉన్న అపోలో డయాలసిస్ క్లినిక్స్ తన కొత్త డయాలసిస్ కేంద్రాన్ని వరంగల్ అపోలో రీచ్ ఎన్‌ఎస్‌ఆర్ హాస్పిటల్‌లో ప్రారంభించింది. దీని ఉద్దేశ్యం మూత్రపిండ సమస్యలు (కిడ్నీ సమస్యలు) ఎదుర్కొంటున్న రోగులకు అత్యుత్తమ డయాలసిస్ వైద్య సేవలు అందించడం అధునాతన సాంకేతికతతో నిర్మించబడిన ఈ సెంటర్‌లో అనుభవజ్ఞులైన నెఫ్రోలజిస్ట్‌లు (కిడ్నీ నిపుణులు), ప్రత్యేక శిక్షణ పొందిన డయాలసిస్ సాంకేతిక నిపుణులు అందుబాటులో ఉంటారు. రోగులు ఇకపై ఆరోగ్యశ్రీ, ఇతర ప్రధాన వైద్య బీమా పథకాల ద్వారా డయాలసిస్ సేవలను పొందవచ్చు. ఇది రోగుల కోసం ఆర్థికంగా సులభతరం చేస్తుంది. మా లక్ష్యం ప్రపంచస్థాయి వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులో కల్పించడమే.

అపోలో డయాలసిస్ క్లినిక్ ప్రారంభం సందర్భంగా ప్రముఖుల వ్యాఖ్యలు

డా.నిర్మల్ పాలపయ్య ఎండి., డిఎం., సీనియర్ నెఫ్రోలజిస్ట్

డయాలసిస్ చికిత్సలో వేగం, సమగ్రత ఎంతో అవసరం, మూత్రపిండ సంబంధిత వ్యాధులను సమయానికి గుర్తించి చికిత్స చేయడం ద్వారా రోగుల జీవన ప్రమాణాలను పెంచవచ్చు. ఈ డయాలసిస్ సెంటర్ ఆధునిక పద్ధతులతో కూడిన చికిత్సలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.